

'రైల్వే జంక్షన్ 'రికార్డులకే పరిమితం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడటౌన్ స్టేషన్‌ను రైల్వే జంక్షన్‌ను కేంద్రప్రభుత్వం రికార్డులకు పరిమితం చేయడం దారుణమని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు ఓ ప్రకటనలో అన్నారు. కాకినాడ నుంచి కోటిపల్లి మీదుగా నరసాపురం, పిఠాపురం వరకూ డబుల్ లైన్ రైల్వే మార్గాన్ని కలపడం ద్వారా కాకినాడ రైల్వే జంక్షన్ అవుతుందన్నారు. కోటిపల్లి రైల్వే మార్గాన్ని మూసివేయడం, పిఠాపురం మెయిన్ లైన్ లేకపోవడంతో కాకినాడ స్టేషన్ జంక్షన్ స్థాయికి రావడం లేదన్నారు. అయినా రైల్వే టిక్కెట్స్‌పై కాకినాడ జంక్షన్ పేరిట రికార్డులను చెలామణీ చేయడం సబబు కాదన్నారు. 2024-29 ఎన్నికల ఫలితాల్లో ఎంపికయ్యే కాకినాడ ఎంపీ, ఎంఎల్ఎలు బాధ్యతాయుత పాత్ర వహించి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు.

అమలు కాని హామీలు

-నమ్మించి మోసం చేసిన పాలకులు
-జాబ్‌కార్డులిచ్చినా జాబ్‌లు ఇవ్వని వైనం
-పూట గడవడమే కష్టంగా సెజ్ నిర్వాసితులు

వందలాది పరిశ్రమలు వస్తాయన్నారు... ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని సభలు పెట్టి ఊదరగొట్టారు. పరిశ్రమల స్థాపన కోసం స్థలం అవసరమన్నారు... పొలాలు ఇస్తే మీ పిల్లల భవిష్యత్తుకు భరోసా ఇస్తామని నమ్మబలికారు. ఇష్టం ఉన్నా లేకున్నా భూములు లాక్కున్నారు. పునరావాస కేంద్రాలకి తరలించారు. ఏళ్లు గడుస్తున్నా పరిశ్రమలు రాలేదు.. పిల్లలకు ఉద్యోగాలూ లేవు. ఇటు భూమి పోయి అటు పిల్లల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారడంతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. పూటకూడా గడవక నానా పాట్లు పడుతున్నారు సెజ్ నిర్వాసితులు.


సెజ్ నిర్వాసితులు

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

జిల్లాలోని కొత్తపల్లి, తొండంగి మండలాల్లో సెజ్ కోసం 10 వేల ఎకరాలను సేకరించారు. 2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మండలంలో శ్రీరాంపురం, పొన్నాడ గ్రామ పంచాయితీల పరిధిలోని 12 గ్రామాల నుంచి ఈ భూములను సేకరించింది. వీరి కోసం కొత్తమూలపేటలో 967 గృహాలతో నిర్వాసిత కాలనీని ఏర్పాటు చేసింది. ప్రారంభంలో సుమారు 600 కుటుంబాలు పునరావాస కేంద్రానికి తరలివెళ్లాయి. అనంతరం దఫదఫాలుగా పూర్తి స్థాయిలో బాధితులంతా పునరావాస కేంద్రానికి చేరుకున్నారు. అప్పట్లో ఇళ్లు, భూములు కోల్పోయిన వారికి జాబ్‌కార్డుతో పాటు, పునరావస కేంద్రానికి తరలివెళ్లేందుకు ఒక్కో కుటుంబానికి రూ.66,250 అందించారు. ఉన్న ఇంటిని, సొంత ఊరును వదిలివెళ్లిన బాధితులకు ఉపాధి కరువైంది. చేసేది లేక బాధితులు రోడ్డెక్కారు. దీంతో ఒక్కో బాధిత కుటుంబానికి జీవనభృతి కోసం రూ.52 వేలు చొప్పున కెఎస్ఇజెడ్ అధికారులు అందించారు. ఏళ్లు గడుస్తున్నా ఉపాధి మాత్రం కల్పించలేదు. అధికారులు ఇచ్చిన జాబ్ కార్డులకు విలువ లేకుండా పోయింది. ఈ నేపథ్యంలోనే సెజ్‌ను జిఎంఆర్‌కు అప్పగించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సమయంలో నిర్వాసితులు తమ ఉపాధి కల్పించాలని ఉద్యమించారు. 2012, 2013లోనూ ఆందోళనలు చేశారు. ఆందోళన చేసినప్పుడల్లా సెజ్ అధికారులు బాధితులకు నచ్చచెబుతూ కాలం వెళ్లబుచ్చుతూనే ఉన్నారు. 2017లోనూ బాధితులు మరోమారు ఉద్యమించారు. దీంతో గతంలో జాబ్ కార్డులు వచ్చిన వారితోపాటు, కొత్తగా ఇవ్వాల్సిన వారికి జాబ్ కార్డులు ఇస్తామని వారికి ఉద్యోగాలు కల్పిస్తామని మరోసారి హామీలు ఇచ్చారు. కాలం గడుస్తున్నా నేటికీ ఇవి అమలు కాలేదు.

నిర్వాసితుల కుటుంబాలు రెట్టింపు...

పునరావాస కేంద్రానికి వచ్చే సమయంలో 967 బాధిత కుటుంబాలు ఉండేవి. ఆ కుటుంబాల్లో వివాహాలు జరిగి కొత్త తరం కూడా వచ్చేసింది. దీంతో బాధిత కుటుంబాల సంఖ్య రెట్టింపు అయ్యింది. పునరావాస కాలనీలోనే ప్రస్తుతం 2,019 మంది ఓటర్లు ఉన్నారు. నాడు నిర్మించిన గృహాల్లోనే రెండు మూడు కుటుంబాలు కాపురాలు ఉండాల్సిన పరిస్థితి. భూములు ఒకరి చేతుల్లోంచి మరోకరి చేతుల్లోకి మారుతున్నాయి తప్ప వీరికి న్యాయం జరిగిన దాఖలాలు లేవు.

పునరావాస కాలనీ పట్ల వివక్ష



పునరావాస కేంద్రం పట్ల అరబిందో యాజమాన్యం వివక్షతను ప్రదర్శిస్తుంది. పునరావస కాలనీని మరిచి ఇతర గ్రామాలను అభివద్ధి చేస్తుంది. కొనపాపపేట, యండపల్లి, ఉప్పాడ, అమీనాబాద్ తదితర గ్రామాలకు అరబిందో యాజమాన్యం నిధులు కేటాయించి రోడ్లు నిర్మిస్తుంది. కాని పరిశ్రమల కోసం భూములిచ్చిన వారిని మరచింది. ఉపాధి లేక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాం. తక్షణమే మాకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.

-మాతా సత్తిబాబు, సెజ్ బాధితుడు

కాలనీలో వసతులు కరువు

పునరావాస కాలనీలో కనీస వసతులు కూడా కరువయ్యాయి. బాధితులను కాలనీకి తరలించడంలో అధికారులు చూపిన చొరవ వారికి వసతులను కల్పించడంలో మరిచారు. కాలనీ ప్రజల ఇబ్బందులను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. నాడు సెజ్, నిన్న జిఎంఆర్, నేడు అరబిందో యాజమాన్యాలు వీరి పట్ల నిర్లక్ష్యంగానే వ్యవహరించాయి. కాలనీలోని పాఠశాల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారినా పట్టించుకునే వారు కరువయ్యారు. రొయ్యల పరిశ్రమలో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు మద్యం, గంజాయి, గుట్కా సేవించడానికి, ఇతర కార్యకలాపాలకు దీనిని వినియోగించుకుంటున్నారని కాలనీవాసులు చెబుతున్నారు.

ఉపాధి కరువాయే..

సెజ్‌లో ఏర్పాటు చేసే పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పిస్తామని ఊర్లను ఖాళీ చేయించిన అధికారులు నేడు ఆ బాధితులకు ఉపాధి కల్పించేందుకు చొరవ చూపడం లేదు. భూములు ఉన్నప్పుడు కూలీనాలీ చేసుకుని జీవించేవారమని, పునరావాస కాలనీకి వచ్చిన తరువాత కూలి కూడా దూరమైందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన జాబ్ కార్డులు నేడు నాలుక గీసుకోవడానికి కూడా ఉపయోగపడటం లేదని వాపోతున్నారు. తాము ఏ గ్రామంలోనూ లేకపోవడంతో ఉపాధి హామీ పనులు కూడా ఉండట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్ట్రాంగ్‌రూమ్‌ల భద్రతపై నిరంతర పర్యవేక్షణ

ప్రజాశక్తి - కాకినాడ

స్ట్రాంగ్ రూముల భద్రతను నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ తెలిపారు. సోమవారం జెఎన్‌టి యుకెలోని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలోని ఇవిఎంలను భద్రపరచిన స్ట్రాంగ్ రూమును, స్టూడేంట్స్ క్యాంటీన్ పైన ఏర్పాటు చేసిన సిసిటివి కెమెరాల కంట్రోల్ రూమును ఆయన ఎస్‌పి ఎస్.సతీశ్‌కుమార్, రిటర్నింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జెఎన్‌టియుకెలో కాకినాడ జిల్లాకు సంబంధించి పార్లమెంటు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఇవిఎంలు, ఇతర పోలింగ్ సామాగ్రిని సురక్షితంగా భద్రపరచడం జరిగింద న్నారు. స్ట్రాంగ్ రూములను సిసిటివి కెమెరాలతో నిరంతరం పర్య వేక్షించడం జరుగుతుందన్నారు. పోటీ చేసిన అభ్య ర్థులు, ఏజెంట్లు స్ట్రాంగ్ రూముల భద్రతను పరిశీలించేందుకు విలుగా క్యాంటీన్ పైన ఉన్న యోగా సెంటర్లో సిసిటివి కెమెరాల కంట్రోల్ రూమును ఏర్పాటు చేశామన్నారు.


సిసిటివి కెమెరాల కంట్రోల్ రూంను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్‌పి

కట్టుదిట్టమైన బందోబస్తు

జిల్లాలో ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నామని ఎస్‌పి ఎస్.సతీశ్‌కుమార్ తెలిపారు. స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశామని, మొదటి లెవల్‌లో కేంద్ర బలగాలు, రెండో లెవల్‌లో స్టేట్ ఆర్మడ్ పోలీస్, మూడో లెవల్‌లో సివిల్ పోలీస్ ఫోర్స్‌ను పెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. కనీసం రెండు రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లను స్ట్రాంగ్ రూముల వద్దకు తీసుకువెళ్లి చూపించడం జరుగుతుందని, స్ట్రాంగ్ రూము 100, 200 మీటర్ల పరిధిలో ఎటువంటి వాహనాలు లోపలికి రాకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఓట్లలెక్కింపు తర్వాత విజయోత్సవ ర్యాలీలు జరపడానికి అనుమతి లేదన్నారు. ఒకవేళ ఎవరైనా నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ పర్యటనలోకాకినాడ పట్టణ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

10 రోజుల ముందే ఏజెంట్ల వివరాలివ్వండి

ప్రజాశక్తి - కాకినాడ

ఎన్నికల కౌంటింగ్‌కు హాజరయ్యే ఏజెంట్ల వివరాలను కనీసం 10 రోజుల ముందు తమకు అందజేయాలని కాకినాడ సిటీ నియోజకవర్గ ఆర్ఒ జె.వెంకటరావు సూచంచారు. సోమవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి తరపు ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.


రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న ఆర్ఒ

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌంటింగ్‌కు హాజరయ్యే అభ్యర్థుల తరపు ఏజెంట్లకు సంబంధించిన సమాచారాన్ని ముందుగా తెలియజేస్తే విచారణ అనంతరం వీరికి పాస్‌లు అందజేస్తామన్నారు. జూన్ 4వ తేదీ ఉదయం పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కిస్తామని, సమాంతరంగా ఇవిఎంల లెక్కింపు ప్రక్రియ కూడా ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఎఆర్ఒ చల్లన్నదొర, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్లు ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



విజేతలకు ప్రశంశాపత్రాలను అందిస్తున్న నిర్వాహకులు

పర్యావరణంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - కాకినాడ

ప్రతి ఒక్కరూ పర్యావరణంపై అవగాహన కల్గివుండాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి విఎల్ఎన్ఎస్.వరప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం పురస్కరించుకుని వేసవి వినోదంలో పాల్గొన్న విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 56 మంది విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభను కనబరిచారు. ఈ సందరంగా ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణపై అవగాహన కల్గివుండాలన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచి జీవవైవిధ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం ఉప గ్రంథాలయ అధికారి కె.కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయంలో జీవవైవిధ్య పుస్తకాలను చదివి అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్ కె.శ్రీనివాసరావు, గ్రీన్ కోర్ క్లస్టర్ కోఆర్డినేటర్ విఎస్‌వి.రమణ మూర్తి, గ్రంథాలయ సిబ్బంది డి.రవికుమార్, ఎవి ఎస్.నాగేంద్ర కుమార్, జి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ

తాము ఒక కోర్సులో విద్యను అభ్యసిస్తే మరొక కోర్సుకి సంబంధించిన సర్టిఫికెట్‌లను ఇస్తున్న కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పివిఆర్ ట్రస్ట్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు కలెక్టర్‌ను కోరారు. సోమవారం విద్యార్థులు కలెక్టర్‌ను కలిసి కాలేజీ యాజమాన్యం నిర్వాకాన్ని వివరించారు. తామంతా బిఎస్‌సి కోర్స్ చేశామని, అయితే కాలేజీ యాజమాన్యం ఒకేషనల్ కోర్స్ సర్టిఫికెట్ అందిస్తుందని తెలిపారు. మూడేళ్ల నుంచి ఒక్కొక్క విద్యార్థి రూ.3.50 లక్షల చొప్పున ఫీజులు చెల్లించి చదువుకున్నామని వివరించారు. తమ ముందు బ్యాచ్ బిఎస్‌సి కోర్సు చదివితే వారికి ఒకేషనల్ కోర్సు చేసినట్లుగా సర్టిఫికెట్ ఇచ్చారని, ప్రస్తుతం ఆ సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ చెల్లదంటూ సంబంధిత శాఖ అధికారులు స్పష్టం చేశారని అన్నారు. తమకు ఒకేషనల్ కోర్స్ సర్టిఫికెట్ ఇస్తారా అని పివిఆర్ కళాశాల యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే నిర్లక్ష్యగా సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.


కలెక్టరేట్ వద్ద వివరాలను వెల్లడిస్తున్న విద్యార్థులు

మంట పుట్టిస్తున్న ఎండలు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మే నెల చివరిలో ఎండలు తీవ్రత ప్రజలను సతమతం చేస్తున్నాయి. ఉదయం 8 అయ్యేసరికి సుర్రుమని కాస్తున్న ఎండకు ప్రజలు పనులన్నీ చక్కబెట్టుకుని ఇళ్లకే పరిమిత అవుతున్నారు. ఎక్కడ చూసినా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఆహ్లాద కరంగా ఉంటుందని సముద్ర తీరానికి వచ్చే పర్యాటకులు ఎండ తీవ్రతను తట్టుకోలేక రాకపోవడంతో ఉప్పాడ-కాకినాడ బీచ్ రోడ్డు జనం లేక పూర్తిగా నిర్మానుష్యంగా మారుతుంది. సాయంత్ర సమయంలో పర్యాటకులతో రద్దీగా ఉండే బీచ్ రోడ్డు సోమవారం ఉదయం వెలవెల పోయింది. మరోపక్క ఆకాశమంత వింత ఆకారంలో మేఘాలు కనువిందు చేస్తున్నాయి. గత రెండు రోజుల నుంచి వాతావరణంలో వచ్చిన మార్పులను దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.


నిర్మానుష్యంగా మారిన ఉప్పాడ-కాకినాడ బీచ్ రోడ్డు

పరిశుభ్రత ద్వారా ఆరోగ్య రక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

చిన్ననాటి నుంచి ప్రతి విద్యార్థి సామాజిక పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించటం ద్వారా ఆరోగ్య పరిరక్షణ సాధ్యమవుతుందని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం ఎన్‌సిసి డైరెక్టరేట్ ఐడిఎస్ఎస్‌సి-2024కు ఎంపికైన ఎన్‌సిసి క్యాడేట్లకు స్థానిక నవోదయ విద్యాలయలో నిర్వహిస్తున్న శిక్షణా శిబిరంలో ఆరోగ్య జాగ్రత్తలపై ఆమె అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆరోగ్య పరిరక్షణ ద్వారా మానసిక వికాసం, శారీరక దృఢత్వం సాధ్యమవుతుందన్నారు. ఈ శిబిరంలో కాకినాడ 18వ ఆంధ్ర బెటాలియన్ కమాండెంట్ కల్నల్ వివేక్ సావన్ పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ విజయలక్ష్మి

భద్రత, కౌంటింగ్ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - కాకినాడ

జూన్ 4న జరగనున్న ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లను కాకినాడ సిటీ నియోజకవర్గ ఆర్ఒ జె.వెంకట రావు సోమవారం పర్యవేక్షించారు. కౌంటింగ్ కోసం ఏర్పాటు చేయాల్సిన టేబుల్స్, విధుల్లో ఉండే సిబ్బందికి కల్పించాల్సిన సౌకర్యాలు, ఇతర అంశాలపై ఆయన అక్కడి అధికారులకు సూచనలు ఇచ్చారు. కౌంటింగ్ సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతిష్టవంతమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్ఒ తెలిపారు. అలాగే స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత, సిసి కెమెరాల పనితీరును ఆయన పరిశీలించారు. మూడంచెల భద్రతతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ పర్యటనలో నగరపాలక సంస్థ ఎస్ఇ పి.సత్యకుమారి, ఎఇ రమేష్‌బాబు, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ నాయుడు, సర్వేయర్ ఆచార్యులు పాల్గొన్నారు.



స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న ఆర్ఒ వెంకటరావు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట పట్టణ పరిధిలోని 33/11 కెవి విద్యుత్ లైన్ మరమ్మత్తుల కారణంగా సామర్లకోట సబ్‌స్టేషన్ పరిధిలోని 11కెవి అన్నపూర్ణమ్మ ఫీడర్‌కు విద్యుత్ సరఫరాను 21 వ తేదీన నిలుపుదల చేస్తున్నట్టు ఎపిఇపిడిసిఎల్(ఆపరేషన్) ఇఇ బిఎన్‌డిఎస్.ప్రభాకర్ తెలిపారు. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ పట్టణంలోని బళ్లమార్కెట్, విగ్నేశ్వర థియేటర్, వీర్రాఘవాపురం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

కార్టూ'నిజం'



కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్న రాక్ సిరామిక్స్

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట ఎడిబి రోడ్డులో రాక్ సిరామిక్స్ పరిశ్రమ యాజమాన్యం కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తుందని కార్మికులు ఆరోపించారు. సోమ వారం లేబర్ కమిషనర్ కార్యాలయంతోపాటు, తహశీల్దార్ కార్యాలయం వద్ద కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఆయా శాఖల అధికారులకు వినతి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరామిక్స్ పరిశ్రమలో పనిచేస్తున్న 30 మంది కార్మికులను ఎటువంటి ముందస్తు సమా చారం లేకుండా తొలగించడం జరిగిందన్నారు. సోమవారం ఉదయం విధులకు వెళ్తున్న సమయంలో సెక్యూరిటీ సిబ్బందితో తమను అడ్డగించి పరి శ్రమలోకి వెళ్లనీయకుండా చేసిందన్నారు. గత 18 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నామని, అర్ధాంతరంగా ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తమను తొలగించడంతో సంబంధిత కార్మిక కుటుంబాలన్నీ రోడ్డున పడ్డాయని అన్నారు. చర్చలకు పిలిపించి మూడు నెలల జీతం ఇస్తామని, రిజైన్ చేసి వెళ్లి పోవాలని యాజమాన్యం చెబుతుందని, 40 నుంచి 50 సంవత్సరాలు వయస్సు పైబడిన కార్మికులను అర్ధాంతరంగా తొలగిస్తే ఏం చేయాలని ప్రశ్నించారు. తక్షణం ప్రజా ప్రతినిధులు, ఉన్నత అధికారులు యాజమాన్యంతో చర్చించి తమకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో రాక్ సిరామిక్స్ కార్మికులు పాల్గొన్నారు.


రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

వేట నిషేధ పరిహారం వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

మత్స్యకారులకు వేట నిషేద పరిహారాన్ని తక్షణమే చెల్లించాలని సిపిఎం కాకినాడ రూరల్ కన్వీనింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ డిమాండ్ చేశారు. సోమవారం రూరల్ మండలంలోని సూర్యారావుపేటలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మత్స్యకారుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపలు గుడ్లు పెట్టే దశలో సముద్రంలో వేటాడితే మత్స్య సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ప్రతిఏటా వేటపై ప్రభుత్వం నిషేధం విధిస్తున్నదని అన్నారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇస్తున్న పరిహారం విషయంలో సందిగ్ధం నెలకొందన్నారు. వైఎస్ఆర్ మత్స్యకార భరోసా పేరుతో మత్స్యకారులకు అందిస్తున్న పరిహారానికి సంబంధించి ఇంతవరకు మార్గదర్శకాలు జారీ కాలేదని అన్నారు. ఎప్పటికి విడుదలవుతాయో కూడా చెప్పలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారులకు సంబంధించిన కీలకమైన అంశంపై వైసిపి, టిడిపి, జనసేన పార్టీలకు చెందిన నేతలు పెదవి విప్పడం లేదన్నారు. వెంటనే పరిహారం చెల్లించాలని లేనిపక్షంలో మత్స్యకారులతో కలిసి ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ పర్యటనలో సింహాద్రి, సూరి, బాబులు, రాజు, అప్పన్న, రాముడు పాల్గొన్నారు.


మత్స్యకారులతో మాట్లాడుతున్న వెంకటరమణ

పద్య, పుస్తక పఠనంపై శిక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిబిరంలో సోమవారం విద్యార్థులకు పుస్తక, పద్య పఠనంపై శిక్షణ ఇచ్చారు. గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ శిబిరంలో ఉపాధ్యాయులు ఆర్.వెంకటేశ్వరరావు, జి.లక్ష్మీనారాయణ కథలు చదవటం, పద్యాలు పాడటంలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగం బుల్లయ్య, పాఠకులు పాల్గొన్నారు.


విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులు

సమిష్టి కృషితోనే ఎన్నికలు ప్రశాంతం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయడంతోనే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తహశీల్దార్ యలకుర్తి రంగారావు అన్నారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది ఓటర్లకు అందుబాటులో ఉంటూ తగు సూచనలు చేశారని, ఎవరిస్థాయిలో వారు శక్తి వంచన లేకుండా కృషి చేయడంతోనే పోలింగ్ ప్రక్రియ విజయవంతం అయ్యిందన్నారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, విఆర్ఒలు ఎ.కిషోర్, జి.సత్యరావు, రొంగల శ్రీను, పడాల వీరేశ్వరరావు, శ్యామల, చిన్నారి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ రంగారావు

నేరాలు ఘోరాలు



బైకును పరిశీలిస్తున్న ఎస్ఐ చిరంజీవి

సరైన పత్రాలు లేని 8 బైకులు స్వాధీనం

ప్రజాశక్తి - అంబాజీపేట

ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో హింసాత్మక సంఘటనలు దృష్ట్యా సిఐ ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో అంబాజీపేట ఎస్ఐ చిరంజీవి సోమవారం మాచవరం పరిధి మెట్ల కాలనీలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కొత్త వ్యక్తులు, అనుమానితుల వివరాలు సేకరిస్తూ బైకులకు సంబంధించిన సరైన పత్రాలు లేని వాటిని 8 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. వాటి వివరాలు సేకరించి పరిశీలించి బైక్ పత్రాలు లేని వాటికి సంబంధించి కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ సోదాలు గ్రామ గ్రామాన కొనసాగుతాయన్నారు. శాంతి భద్రతల పట్ల ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఈ సోదాలలో ఎస్ఐ తోపాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గాయపడిన మహిళ మృతి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఒక మహిళ సోమవారం పరిస్థితి విషమించి మృతి చెందింది. రాజోలు మండలం సోంపల్లికి చెందిన చింతా వెంకటేశ్వరి (47) ఈ నెల 17న ముమ్మిడివరం బైకుపై వచ్చి తిరిగి వెళుతుండగా, మండల పరిధిలోని అనాతవరం వద్ద కుక్క అడ్డురావడంతో బైకు అదుపు తప్పి పడిపోయారు. ఈ ప్రమాదంలో చింతా వెంకటేశ్వరి తీవ్రంగా గాయపడగా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మతి చెందింది. మతురాలికి కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ మేరకు ముమ్మిడివరం ఎఎస్ఐ జాన్ బాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జారిపడి గీత కార్మికుడు మృతి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

తాడిచెట్టిపై నుంచి జారిపడి కల్లుగీత కార్మికుడు మృతి చెందిన సంఘటన కొమరగిరిలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని కొమరగిరి శివారు వెంకటరాయపురం చెందిన కల్లుగీత కార్మికుడు శీలం లక్ష్మణరావు (53) సోమవారం ఉదయం కళ్ళు గీసేందుకు తాడిచెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి కింద పడిపోయాడు. పడిన వెంటనే అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన లక్ష్మణరావుకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. లక్ష్మణరావు ప్రమాదవశాత్తు అకాల మరణం చందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నేరుగా విలపించారు. దీనిపై కుటుంబ సభ్యులు కొత్తపల్లి పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ స్వామి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాణసంచా కలిగిన వ్యక్తిపై కేసు

ప్రజాశక్తి - గోపాలపురం

ఎటువంటి అనుమతులు లేకుండా బాణ సంచా సామగ్రి కలిగి ఉన్న వ్యక్తిపై కేసు నమోదు చేశామని దేవరపల్లి సిఐ బాలసురేష్‌బాబు తెలిపారు. ఆదివారం మండలంలోని కరిచర్లగూడెం గ్రామానికి చెందిన షేక్ దాదాసాహెబ్ వద్ద ఎటువంటి లైసెన్సులు లేకుండా బాణ సంచా సామగ్రి తారాజువ్వలు, ఔట్లును నిల్వ చేశాడన్నారు. వీటి విలువ సుమారు రూ.10వేలు ఉంటుందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి మందుగుండు సామగ్రిని సీజ్ చేశామని తెలిపారు.

వృద్ధురాలిపై అత్యాచారం

ప్రజాశక్తి - పిఠాపురం

గొల్లప్రోలు పట్టణం రైల్వే స్టేషన్ సమీపంలోని 60 ఏళ్ల వృద్ధురాలిపై ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి పట్టణానికి చెందిన వద్ధురాలు గొల్లప్రోలు రైల్వే స్టేషన్ సమీపంలో గత 20 ఏళ్లుగా గేదెలను మేపుకుంటూ మకాంలో నివాసం ఉంటోంది. పక్క మకాంలో పని చేస్తున్న యువకులు గత రాత్రి వృద్ధురాలిపై అత్యాచానికి పాల్పడారన్నారు. సమాచారం అందుకున్న పట్టణ ఎస్ఐ బాలాజీ సంఘటనా ప్రాంతానికి వెళ్లి పరిశీలించారన్నారు. వృద్ధురాలి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ బాలాజీ తెలిపారు. వద్ధురాలిని వైద్య పరీక్షలు కోసం పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కోటనందూరు

తుని రైల్వే స్టేషన్ పరిధిలో విజయవాడ నుంచి విశాఖపట్నం వైపు వెళ్తున్న గుర్తు తెలియని రైతుల నుంచి ప్రమాదవశాత్తు జారిపడి ఒక వ్యక్తి మృతి చెందాడు. ఇతని వయస్సు సుమారు 60 ఏళ్లు ఉంటుందని రైల్వే స్టేషన్ ఎస్ఐ షేక్ అబ్దుల్ మహబూబ్ అన్నారు. మరణించిన వ్యక్తి వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదు. బ్లూ కలర్ ఫాంట్, గులాబీ రంగు షర్టు ఫుల్ హాండ్స్ ధరించినట్లు తెలిపారు. తుని ఏరియా ఆసుపత్రి మాచురీలో మృతదేహాన్ని భద్రపర్చినట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు తుని గవర్నమెంట్ రైల్వే పోలీస్ స్టేషన్ 9490619020 నెంబర్ కు సమాచారం అందించాలని ఆయన కోరారు.



ఆలయంలో పూజలు చేస్తున్న తోట త్రిమూర్తులు

పిల్లారాయ స్వామిని దర్శించుకున్న తోట త్రిమూర్తులు

ప్రజాశక్తి - యానాం

మండపేట నియోజకవర్గ వైసిపి అభ్యర్థి తోట త్రిమూర్తులు సోమవారం యానాం విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక పిల్లారాయ వీధిలో కొలువై ఉన్న పిల్లారాయ స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్థానిక నాయకులు తోట త్రిమూర్తులకు ఘనంగా స్వాగతం పలికి, దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గంధం శంకర్రావు, కాకి నాగేశ్వరరావు, కవల తిరుమలనాయుడు, అడబాల శివ పాల్గొన్నారు.

పేద కార్మికునికి పెద్ద కష్టం

-లివర్, క్లోమం వ్యాధులతో పోరాటం
-సాయం కోసం ఎదురుచూపులు



దాతలు సాయం కోరుతున్న కుటుంబ సభ్యులు.

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఏరోజుకారోజు రెక్కాడితే గాని డొక్కాడని పేద కార్మికునికి పెద్ద కష్టం వచ్చింది. చేపల వేట వృత్తిగా కలిగిన వృద్ధ తల్లిదండ్రులకు ఉన్న ఒక్కగా నొక్క కొడుకు, ఆ కుటుంబానికి జీవనాధారంగా ఉంటూ పెయింటింగ్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అనుకోకుండా అనారోగ్యం రావడం, లివర్, క్లోమం పాడవ డంతో ప్రాణాలు నిలబెట్టుకోవడానికి పోరాటం చేస్తున్నాడు. వివరాల్లోకి వెళితే...తాళ్లరేవు పంచాయతీ రచ్చవారిపేట గ్రామానికి చెందిన 26 ఏళ్ల రచ్చ విజయకుమార్ పెయింటింగ్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఏడాది క్రితమే దీపిక అనే అమ్మాయితో అతనికి వివాహం అయింది. భార్య గర్భవతిగా ఉంది. రెండు నెలల క్రితమే పెయింటింగ్ పనిచేస్తున్న సమయంలో కడుపులో తీవ్ర నొప్పి రావడంతో తాళ్లరేవులో ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ మూడు రోజులు వైద్యం చేసి కాకి నాడలోని మరో ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. వైద్య ఖర్చులు తట్టుకోలేక అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించి వైద్యం చేస్తున్నారు. అయితే అప్పటికే ఆరోగ్యశ్రీ కోటా అయిపో వడంతో ఆ పేద కుటుంబం వైద్యానికి సంబం ధించి స్తోమతకు మించిన అప్పులు చేసి ఖర్చు చేశారు. ఉన్న ఇల్లు కూడా తాకట్టు పెట్టి వైద్యం చేయిస్తున్నారు. గ్రామస్తులు తమకు తోచిన సహాయం అందజేశారు. బాధితుడు తండ్రి మత్స్యకారుడైనప్పటికీ వృద్ధాప్యంతో ఏ పని చేయలేకున్నాడు. నలుగురు కుమార్తెల తర్వాత పుట్టిన కుమారుడు విజయకుమార్‌ను కాపాడుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడు. తన ఇంటితోపాటు కుమార్తె ఇల్లు తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చి వైద్యానికి ఖర్చు చేశారు. ఇంకా ఆపరేషన్ ఇతర ఖర్చులకోసం సుమారు రూ.3 లక్షల వరకు అవసరం అవుతుందని వైద్యులు తెల్చిచెప్పారు. వైద్య ఖర్చులు ఏమాత్రం భరించలేని ఆ పేద కుటుంబానికి దాతలు మానవతాదృక్పథంతో ఆర్థిక సాయాన్ని అందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. సహాయం చేసే దాతలు 9704555308 నెంబర్‌కు ఫోన్ పే చేయాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు

ముదునూరిని పార్టీ నుంచి తొలగించాలి



యనమలతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

టిడిపి రాష్ట్ర కార్యదర్శి, అమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు ముదునూరి మురళి కృష్ణరాజును పార్టీ నుంచి తొలగించాలని ప్రత్తిపాడు టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడును ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి నాయకులు కలిసి ఈ మేరకు ఫిర్యాదు చేశారు. ఎన్నికల ముందు పార్టీలో చేరి రాష్ట్ర పదవి పొందిన ముదునూరి మురళీకృష్ణరాజు వైసిపి నేతల నుంచి డబ్బు తీసుకుని ప్రత్తిపాడు మండలంలో వైసిపి కొమ్ము కాశారని వివరించారు. పార్టీలో చేరినప్పటి నుంచి కార్యకర్తల బలాలు, బలహీనతలు వేసుకుంటూ వచ్చి ఎన్నికల మూడు రోజులు ముందు తన నిజ రూపం బయటపెట్టి టిడిపికి నష్టం వచ్చేలా వైసిపి ఎంపీ అభ్యర్థి సునీల్, వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి వరుపుల సుబ్బారావుకి ఓట్లు వేయించారని తెలిపారు. ఈ సందర్భంగా అందుకు గల ఆధారాలను ఆయనకు వివరించారు. కార్యకర్తల అభిప్రాయాలను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని రామకృష్ణుడు హామీ ఇచ్చారు.

In the Court of the Vth Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 758/2023

Between:
Shaik Durga ...Plaintiff
AND
Ragitha Srinivas and another ...Defendants

To:
D-1: Ragitha Srinivas, S/o. (late) Satyam, aged 51 years, D.No. 16-2-429/A, Poojarivari Veedhi, Dummulupeta, Kakinada, Kakinada District.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 20-6-2024వ తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం|| 10.30 ని||లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

T.RADHA KRISHNA
Advocate, Kakinada
Cell: 9848627933

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు



ఇసుక ర్యాంపును పరిశీలిస్తున్న కలెక్టర్ నివాస్

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఇసుక అక్రమ రవాణా చేసిన, నిల్వ ఉంచిన కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ జె.నివాస్ హెచ్చరించారు. సోమవారం మండలంలోని గోవలంక, పిల్లంక ఇసుక ర్యాంపులను ఆయన తనిఖీ చేశారు. యానాం సరిహద్దు ప్రాంతం కావడంతో నిత్యం రాత్రి వేళల్లో ఆంధ్రా ప్రాంతం నుంచి యానాంకు ఇసుకను అక్రమంగా లారీలతో ఇష్టారాజ్యంగా తరలిస్తున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు వెళ్ళడంతో కలెక్టర్ నేరుగా రంగంలోకి దిగారు. ర్యాంపులను తనిఖీలు చేసి, ఇకపై నిఘాను పెంచి ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఆర్‌డిఒ కిషోర్, ఎఎస్‌పి రవికుమార్, డిఎస్‌పి హనుమంతరావు, సిఐ శ్రీనివాసరావు,రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

జియో ఫైబర్ ప్రారంభం



వివరాలను వెల్లడిస్తున్న మేనేజర్ శిరీష్

ప్రజాశక్తి - ఏలేశ్వరం

వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించేందుకు జియో ఫైబర్‌ను ప్రారంభిస్తున్నట్లు పెద్దాపురం డివిజన్ మేనేజర్ తోట శిరీష్ అన్నారు. జియో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పట్టణాలకే కాకుండా గ్రామీణ ప్రాంత వాసులకు సేవలు విస్తరించిందన్నారు. జియో ఎయిర్ ఫైబర్ ద్వారా రూ.500లకు టివి చానల్స్, 14 ఓటిటి యాప్స్, అన్లిమిటెడ్ వైఫై కాలింగ్, 30 నుంచి 100 ఎంబిబిఎస్ వేగంతో ఇంటర్నెట్ సౌకర్యం తదితర సేవలు రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జియో పాయింట్ లీడర్ జగన్, మేనేజర్ నీలి సురేంద్రబాబు, అసిస్టెంట్ మేనేజర్ బాలు, డిస్ట్రిబ్యూటర్లు శివ, వైకుంఠ శంకర్ పాల్గొన్నారు.

In the Court of the Special Magistrate, Tanuku
Crl. M.P. No. 1072/2024 in C.C. No. 1269/2021

Between:
Chundru Jayaraju ...Petitioner/ Complainant
AND
Nandamuri Karuna Sridevi @ Karuna Kumari ...Respondent/ Accused

నిందితురాలు హాజరు నిమిత్తం సెక్షన్ 82, Cr.P.C. ప్రకారం వేయించిన ప్రకటన

ఇందుమూలంగా తెలియచేయునది ఏమనగా, పై నెంబర్ గ్రంధములో ముద్దాయి నందమూరి కరుణకుమారి అనే కరుణ శ్రీదేవి, భర్త: శ్రీనివాసరావు, ఫ్లాట్ నెంబర్ 308, ధన రెసిడెన్సీ, ఐటిఐ కాలేజ్ దగ్గర, నల్లజర్ల - 534112, ఆం.ప్ర. వారికి సమన్లు వారంట్ జారీ కాబడి పై నెంబర్ కేసులో ఎన్.ఐ. యాక్ట్ సెక్షన్ 138 క్రింద కేసు నెంబర్ 1269/2021 లో నేరానికి పాల్పడినట్లు (లేదా నేరానికి పాల్పడినట్లు అనుమానించబడ్డారని) శ్రీ కోర్టు వారి ఎదుట ఫిర్యాదు చేయబడినది. మీపై సమన్లు అమలు జరగనందున సదరు సమన్లు అమలు కొరకు శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు పై **ది. 26-06-2024 తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం|| 10.00లకు** స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియచేసుకోవలసినదిగాను లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని మీకు తెలియచేయడమయినది.

వంగూరి వెంకట ఆదినారాయణ కిషోర్ (వంగూరి కిషోర్)
పిటీషనర్/ కంప్లయినెంట్ యొక్క న్యాయవాది
తణుకు, సెల్: 9989027768

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
A.S. No. 16/2022

Between:
పిటిషనరు/అప్పిలెంటు:
శ్రీ గుడిగుంట్ల చంద్రశేఖరరావు
Vs
రెస్పాండెంట్లు/ రెస్పాండెంట్లు:
శ్రీ గుడిగుంట్ల వెంకటేశ్వరరావు వగైరా

6th Respondent: షేక్ షాజహాన్, S/o. మస్తాన్, పు|| ముస్లిం, 2వ వార్డు, డోర్ నెం. 2-9-20, R/o. నిడదవోలు.
7th Respondent: అబ్దుల్ ఇబ్రహీం, S/o. అబ్దుల్ గాలిఫ్, పు|| ముస్లిం, డోర్ నెం. 2-19-11, R/o. నిడదవోలు.
8th Respondent: అబ్దుల్ సనావుల్లా, S/o. అబ్దుల్ గాలిఫ్, పు|| ముస్లిం, డోర్ నెం. 2-9-25, R/o. నిడదవోలు.

యీ నెంబరు అప్పీలు మరియు పై పిటిషన్లులలో 6 to 8 రెస్పాండెంట్లు అయిన మీపై దాఖలు చేయగా సదరు అప్పీలు మరియు పిటిషన్లులల 6 to 8 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా మరియు పోస్టల్ ద్వారా పలుమార్లు నోటీసులు పంపించినను ఉద్దేశ్యపూర్వకంగా Avoid చేయుచున్నందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పై నెంబరు అప్పీలు మరియు పిటిషన్లులలో 6 to 8 రెస్పాండెంట్లు అయిన మీరు శ్రీ కోర్టు వారి ఎదుట **ది. 18-6-2024వ తేదీన ఉదయం 10 గం|| 30 ని||లకు** స్వయంగా గాని, లేక వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియపర్చగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

కొవ్వూరు 20-5-24
జి.ఎస్.ఎస్.మురళీమోహన్
అడ్వకేట్, రాజమండ్రి

వ్యవసాయ కార్యాలయానికి దారేదీ..?

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి



మూసుకుపోయిన కార్యాలయానికి వెళ్లే దారి

కొత్తపల్లి వ్యవసాయాధికారి కార్యాలయానికి వెళ్లేందుకు దారి లేక అధికారులతోపాటు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాలకు మధ్యలో వ్యవసాయ శాఖ కార్యాలయం ఉండేది. అయితే ఈ కార్యాలయం ఎదురుగా ఆర్‌బికెను నిర్మించారు. దీని పక్క నుంచి చిన్న సందులోంచి వ్యవసాయ శాఖ కార్యాలయానికి వెళ్లేలా మార్గం ఇచ్చారు. అయితే ఇటీవల నూతనంగా వచ్చిన తహశీల్దార్ రెవెన్యూ కార్యాలయం సరిహద్దులకు కొలతలు వేయించి సరిహద్దు రాళ్లను వేసి ఫెన్సింగ్ వేశారు. దీంతో వ్యవసాయ శాఖ కార్యాలయానికి వెళ్లే మార్గం పూర్తిగా మూసిపోయింది. తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని వ్యవసాయ కార్యాలయానికి వెళ్లే మార్గాన్ని కల్పించాలని రైతులు కోరుతున్నారు.

దస్తావేజు పోయినది

అల్లంకి శివప్రసాద్, డోర్ నెం. 64-27-26/1, గాదిరెడ్డి నగర్, రాజమండ్రి, తూ||గో||జిల్లాలో నివసిస్తున్న నా భార్య లేటు యిద్దెం శాంతి పేరున గల ఒరిజినల్ తనఖా **దస్తావేజు నెం. 12813/2006** గుంటూరు సబ్‌రిజిస్టర్ ఆఫీస్‌లో రిజిష్ట్రీ కాబడిన దస్తావేజు ది. **16-5-2024వ** తేదీన నేను నా ఇంటి నుండి రాజమండ్రి కోర్టు సెంటర్ వద్ద నోటరీ నిమిత్తం వచ్చుచుండగా గోకవరం బస్‌స్టాండ్ మార్గం మధ్యలో పడిపోయినది. ఎంత వెతికిన కనిపించలేదు. కనుక పై నెంబరు గల దస్తావేజు ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

అల్లంకి శివప్రసాద్
డోర్ నెం. 64-27-26/1, గాదిరెడ్డి నగర్
రాజమండ్రి, తూ||గో||జిల్లా
సెల్: 7382547125

రెడ్ జోన్స్‌లో డ్రోన్స్ వినియోగించ రాదు

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో రెడ్‌జోన్స్‌గా గుర్తించిన ప్రాంతాల్లో వీడియోలు, ఫొటోలు తీసేందుకు డ్రోన్స్‌ను వినియోగించరాదని జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ, ఎన్నికల నిర్వహణ సామాగ్రి భద్రత దృష్టిలో ఉంచుకుని జూన్ 4న ఓట్ల లెక్కింపు సందర్భంగాను, అనంతరం నిర్వహించే విజయోత్సవ ర్యాలీలలో అభ్యర్థులు, రాజకీయ పార్టీలు కాకినాడ జెన్‌టియుకె వద్ద, కాకినాడలోనూ, జిల్లాలోని ఇతర రెడ్‌జోన్స్ ప్రాంతాల్లో డ్రోన్‌లను వినియోగంచరాదని తెలిపారు. ఈ ఆదేశాలను అందరూ ఖచ్చితంగా పాటించాలని, జూన్ 6వ తేదీ వరకు ఎటువంటి డ్రోన్ కెమెరాలు వినియోగించరాదని ఎవరైనా అతిక్రమించిన వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.

దస్తావేజు పోయినది

అల్లంకి శివప్రసాద్, డోర్ నెం. 64-27-26/1, గాదిరెడ్డి నగర్, రాజమండ్రి, తూ||గో||జిల్లాలో నివసిస్తున్న నా భార్య లేటు యిద్దెం శాంతి పేరున గల ఒరిజినల్ తనఖా తీర్మానం రశీదు **దస్తావేజు నెం. 13449/2006** గుంటూరు సబ్‌రిజిష్టర్ ఆఫీస్‌లో రిజిష్ట్రీ కాబడిన దస్తావేజు ది. **16-5-2024వ** తేదీన నేను నా ఇంటి నుండి రాజమండ్రి కోర్టు సెంటర్ వద్ద నోటరీ నిమిత్తం వచ్చుచుండగా గోకవరం బస్‌స్టాండ్ మార్గం మధ్యలో పడిపోయినది. ఎంత వెతికిన కనిపించలేదు. కనుక పై నెంబరు గల దస్తావేజు ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

అల్లంకి శివప్రసాద్
డోర్ నెం. 64-27-26/1, గాదిరెడ్డి నగర్
రాజమండ్రి, తూ||గో||జిల్లా
సెల్: 7382547125

జనరల్ నోటీసు
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, పెద్దాపురం
ఐ.పి. నెం. 6/2024

బిట్వీన్:
కొమ్మిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ, ప్రొప్రయిటర్, మెజర్స్: శ్రీ సాయి దుర్గా ఎంటర్‌ప్రైజెస్, తండ్రి: చిన్న నూకరాజు హిందు, వ. 45 సం.లు, డోర్. నెం. 2-1, పిఠాపురం రోడ్, దివిలి గ్రామం, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా **-పిటీషనర్**

మరియు

1. బత్తుల హరీష్, తండ్రి: పద్మరావు, వ. 35 సం.లు, వ్యవసాయం, తాటిపర్తి గ్రామం, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా.
2. పేపకాయల సురేష్, తండ్రి: జోగేశ్వరరావు, వ. 48 సం.లు, వ్యవసాయం, తాటిపర్తి గ్రామం, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా.
3. కంటబోయిన వీరబాబు, తండ్రి: అప్పారావు, వ. 50 సం.లు, ఫైనాన్స్ & వ్యవసాయం చంద్రమాంపల్లి గ్రామం (దివిలి), పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా.
4. ది బ్రాంచ్ మేనేజర్, టాటా కేపిటల్ లిమిటెడ్, వార్డ్ నెం.14, శ్రీ దీప్తి టవర్స్, 13-1-46, ఫస్ట్ ఫ్లోర్, రోడ్.నెం.2, సూర్యారావుపేట, కాకినాడ, కాకినాడ జిల్లా.
5. ది బ్రాంచ్ మేనేజర్, టివిఎస్ క్రెడిట్ కార్పొరేషన్, 2వ ఫ్లోర్, డో.నెం.79-2-10/1, తిలక్ రోడ్, గాంధీపురం, రాజమహేంద్రవరం.
6. ది బ్రాంచ్ మేనేజర్, పూనవాల ఫైనాన్స్ కార్పొరేషన్, 3వ ఫ్లోర్, కొండూరి స్క్వేర్, 36-7-14, కొండూరు వీధి, ఇన్నీస్ పేట, రాజమహేంద్రవరం.
7. ది బ్రాంచ్ మేనేజర్, పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్లాక్-బి, ఎస్ఎన్ 10, డోర్. నెం.2-1-19, సుభద్ర ఆర్కేడ్ కాంప్లెక్స్, భానుగుడి జంక్షన్, కాకినాడ.
8. ది బ్రాంచ్ మేనేజర్, చోళమండలం ఇన్వెస్ట్మెంట్ & ఫైనాన్స్ కో. లిమిటెడ్., డోర్.నెం. 12-2-32, 2వ ఫ్లోర్, వినాయక కాంప్లెక్స్, దంతు వారి వీధి, రామారావుపేట, కాకినాడ.
9. ది బ్రాంచ్ మేనేజర్, బజాజ్ ఫైనాన్సియల్ సర్వీస్ లిమిటెడ్., డోర్. నెం. 13/1/57, SVSR కాంప్లెక్స్, మెయిన్ రోడ్, ఆపోజిట్ అపోలో హాస్పటల్, రామారావుపేట, కాకినాడ.
10. ది బ్రాంచ్ మేనేజర్, ఇక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ లిమిటెడ్., డోర్.నెం.27-4-16, టెంపుల్ స్ట్రీట్, చైతన్య జ్యుయలర్స్ పైన, కాకినాడ. **-రెస్పాండెంట్స్**

పై నెంబరు ఇన్ సాల్వెన్సీ పిటీషన్‌ను, పై పిటీషనరు పై ప్రతివాదులపై తనను ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని పై కోర్టు వారి ఎదుట దాఖలు చేసియున్నారు. సదరు పై నెంబరు పిటీషన్ను ది.25-6-2024వ తేది ఉదయం గం|| 10:30 ని||లకు వాయిదా విచారణకు ఉండివున్నది.

కావున పై ప్రతివాదులు మరియు ఇతరులు ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్ననూ పై కోర్టు వారి ఎదుట **ది. 25-6-2024వ తేది ఉదయం గం|| 10:30 ని||లకు** స్వయంగా గాని, వకీలు గారి ద్వారాగాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై తమ తమ అభ్యంతరములను తెలియజేయ వలెను. లేనిచో మీ పరోక్షమున గౌరవనీయ శ్రీ కోర్టు వారు కేసు తీర్మానించెదరని తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

పిటీషనర్ న్యాయవాదులు
శ్రీ రాగం కామేశ్వరరావు
శ్రీ బి.ఎ.కె. ఈశ్వరబాబు
శ్రీ రావుల రమేష్
శ్రీమతి కె.సూర్యప్రభ, అడ్వకేట్స్
పెద్దాపురం, సెల్ నెం. 99895 36800

In the Court of the Principal Junior Civil Judge Cum First Class Magistrate, Peddapuram
D.V.C. No. 8/2021

Between:
Smt. Varadhi Veera Sandhya ...Complainant/ Petitioner
AND
Varadhi Durga Rajendra ...Respondents/ Respondents

To:
Respondents:
R-5: Kona Prabha, D/o. Varadhi Ramu, aged 27 years, Hindu, House wife, R/o. D.No. 22-1-33, Veerabhadrapuram, Rajamahendravaram, E.G.District.
R-6: Varadhi Anantha Lakshmi, D/o. Varadhi Ramu, aged 28 years, House wife, R/o. D.No. 22-1-33, Veerabhadrapuram, Rajamahendravaram, E.G.District.
R-7: Varadhi Ramadevi, D/o. Varadhi Ramu, aged 25 years, Hindu, House wife, R/o. D.No. 22-1-33, Veerabhadrapuram, Rajamahendravaram, E.G.District.

పై నెంబరు కేసులో 5 to 7 రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనకుండగా ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 05-06-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం|| 10.30 ని||లకు** మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కర్రి లక్ష్మణరావు, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9701141019

రావణ వాహనంపై సత్యదేవుని ఊరేగింపు

ప్రజాశక్తి - అన్నవరం



పురవీధుల్లో ఊరేగుతున్న సత్యదేవుడు

అన్నవరం సత్యదేవుని వార్షిక కళ్యాణోత్సవాల్లో భాగంగా మూడవరోజైన సోమవారం వధూ వరులైన స్వామి, అమ్మవార్లకు సంప్రదాయబద్ధంగా అరుంధతీ నక్షత్ర దర్శనం గావించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానాలయంలో అర్చక స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి ఏడు గంటలకు కొండ దిగువన తొలిపావంచాల వద్ద నుంచి రావణవాహనంపై ఊరేగింపు నిర్వహించారు. తొలుత ఆలయ చైర్మన్ రాజా ఐవి.రోహిత్, ఇఒ కోడూరి రామచంద్రమోహన్ కొబ్బరికాయలు కొట్టి లాంఛనంగా వాహనాన్ని లాగి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోలాటాలు, బ్యాండ్ మేళాలు, విచిత్ర వేషధారణలు, తప్పెటగుళ్లు తదితర కళారూపాల నడుమ స్వా మి, అమ్మవార్ల గ్రామోత్సవం అత్యంత వైభవంగా సాగింది.

పబ్లిక్ ప్రకటన
మహారాజశ్రీ అడిషినల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్-కమ్-జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, పెద్దాపురం
ఐ.ఏ. 40/2024
ఒ.ఎస్. 11/2024

బిట్వీన్:
సిమ్మ మణికంఠ, తండ్రి. నారాయణ, వ. 34 సం.లు, ప్రైవేట్ ఎంప్లాయి, డోర్ నెం.7-16-5, దర్గాపేట, పెద్దాపురం పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా. **...పిటీషనర్/వాది**

మరియు

నల్లల దొరబాబు, తండ్రి. సత్యనారాయణ, వ. నిల్, బిజినెస్, డోర్. నెం.4-12, గోలివారి వీధి, వడ్లమూరు గ్రామం, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా **...రెస్పాండెంట్/ప్రతివాది**

పై నెంబరు దావాలో వాది సిమ్మ మణికంఠ, నల్లల దొరబాబుపై పెద్దాపురం ఎ.జె.ఎఫ్.సి. మేజిస్ట్రేట్ వారి కోర్టు నందు దావా దాఖలు చేసినారు. శ్రీ కోర్టువారు ప్రతివాది అయిన నల్లల దొరబాబుకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక, ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి పంపించివేయుచున్నారు.

కావున పై దావా ది. 18-6-2024వ తేదికి వాయిదా ఉన్నందున ప్రతివాది **ది.18-6-2024వ తేదీన ఉదయం గం|| 10:30 ని||లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి, మీకేమైనా అభ్యంతరములు ఉన్నచో స్వయంగా గాని, వకీలు గారి ద్వారా గాని తెలియ జేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున కేసును శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాది తరుపు న్యాయవాది
శ్రీ రాగం కామేశ్వరరావు
శ్రీమతి కె.సూర్యప్రభ, అడ్వకేట్స్
పెద్దాపురం, సెల్ నెం. 99895 36800

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. No. 713/2022, I.A. No. 714/2022
I.A. No. 715/2022, I.A. No. 716/2022
I.A. No. 717/2022, I.A. No. 718/2022
I.A. No. 407/2022, I.A. No. 167/2024
I.A. No. 168/2024, A.S. No. 16/2022

Between:
పిటిషనరు/అప్పిలెంటు:
శ్రీ గుడిగుంట్ల చంద్రశేఖరరావు
Vs
రెస్పాండెంట్లు/ రెస్పాండెంట్లు:
శ్రీ గుడిగుంట్ల వెంకటేశ్వరరావు వగైరా

6th Respondent: షేక్ షాజహాన్, S/o. మస్తాన్, పు|| ముస్లిం, 2వ వార్డు, డోర్ నెం. 2-9-20, R/o. నిడదవోలు.
7th Respondent: అబ్దుల్ ఇబ్రహీం, S/o. అబ్దుల్ గాలిఫ్, పు|| ముస్లిం, డోర్ నెం. 2-19-11, R/o. నిడదవోలు.
8th Respondent: అబ్దుల్ సనావుల్లా, S/o. అబ్దుల్ గాలిఫ్, పు|| ముస్లిం, డోర్ నెం. 2-9-25, R/o. నిడదవోలు.

యీ నెంబరు అప్పీలు మరియు పై పిటిషన్లులలో 6 to 8 రెస్పాండెంట్లు అయిన మీపై దాఖలు చేయగా సదరు అప్పీలు మరియు పిటిషన్లులల 6 to 8 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా మరియు పోస్టల్ ద్వారా పలుమార్లు నోటీసులు పంపించినను ఉద్దేశ్యపూర్వకంగా Avoid చేయుచున్నందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పై నెంబరు అప్పీలు మరియు పిటిషన్లులలో 6 to 8 రెస్పాండెంట్లు అయిన మీరు శ్రీ కోర్టు వారి ఎదుట **ది. 18-6-2024వ తేదీన ఉదయం 10 గం|| 30 ని||లకు** స్వయంగా గాని, లేక వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియపర్చగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

కొవ్వూరు 20-5-24
జి.ఎస్.ఎస్.మురళీమోహన్
అడ్వకేట్, రాజమండ్రి

'ఓట్ల లెక్కింపునకు సహకరించండి'

ప్రజాశక్తి - పెద్దాపురం

జూన్ 4 న జరిగే సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ కోరారు. సోమవారం స్థానిక మున్సిపల్ సెంటర్‌లోని అంబేద్కర్ భవనంలో డిఎస్‌పి లతాకుమారి అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. కౌంటింగ్ సందర్భంగా తీసుకుంటున్న బందోబస్తు చర్యలను వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉన్నందున విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదన్నారు. ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐ వై రవికుమార్, సామర్లకోట సిఐ డి.సురేష్, ఎస్ఐలు వి.సురేష్, మౌనిక పాల్గొన్నారు.

దివ్య విజయం సాధిస్తుంది: యనమల

ప్రజాశక్తి - కోటనందూరు

తుని నియోజకవర్గంలో తన కుమార్తె యనమల దివ్య గెలుస్తుందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం తేటగుంట టిడిపి కార్యాలయంలో ముఖ్య నేతలు, కౌంటింగ్ ఏజెంట్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి అంచనాలను మించి అద్భుతమైన విజయాన్ని అందిపుచ్చు కుంటామన్నారు. జూన్ నాలుగున జరిగే కౌంటింగ్ ప్రక్రియపై కౌంటింగ్ ఏజెంట్లకు విధివిధానాలను ఆయన వివరించారు. ఎలాంటి సందేహాలున్నా కౌంటింగ్ కు వెళ్లేముందే వాటిని నివృత్తి చేసుకోవాలని సూచించారు. కౌంటింగ్‌లో ఎటువంటి అభ్యంతరం ఉన్నా తక్షణమే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. ఈ సమావేశంలో యనమల రాజేష్, మోతుకూరి వెంకటేష్, అంకమరెడ్డి బుల్లిబాబు, గాడి రాజబాబు, అంకమ్మరెడ్డి రమేష్, నెమ్మది సత్యనారాయణ, తుని, కోటనందూరు తొండంగి తుని టౌన్ కౌంటింగ్ ఏజెంట్లు పాల్గొన్నారు.